# చినుకులు

ములుగు లక్ష్మిమైధిలి


చినుకులు
ముయుగు లక్ష్మిమైథిలి

# చినుకులు

ములుగు లక్ష్మీ మైథిలి

# చినుకులు

(కవితా సంపుటి)

సంకలనం : శ్రీమతి ముయుగు లక్ష్మీమైథిలి

ప్రతులు : 500

మూల్యం : రూ. 50/-

అన్ని హక్కులు : యం.వి.కె. విశ్వనాథ్ వి

ప్రతులకు : 1. శ్రీమతి ముయుగు లక్ష్మీమైథిలి
W/o యం. చంద్రశేఖరరావు
చంద్రమౌళి నగర్, 10వ వీధి,
వేదాయపాళెం, నెల్లూరుజిల్లా - 524 004.
సెల్ : 9441685293
మరియు
2. విశాలాంధ్ర బుక్ హౌస్ అన్ని బ్రాంచీలు
3. "దిశ" అన్ని బ్రాంచీలు

కవర్‌పేజి డిజైనర్ : శ్రీ పోణంగి సాయి హరీష్

ముద్రణ : చందన గ్రాఫిక్స్,
రాయాజీవీధి, నెల్లూరు - 1.
సెల్ : 9246433644

# ములుగు లక్ష్మీమైథిలి



## నా మాట

మనం ఏదైనా సాధించగలిగాము అంటే, అది మన తల్లిదండ్రుల కడుపు చలువ. వారి దీవెన కొండంత అండ. అందుకే ముందుగా జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పాదాభివందనం. నా గురువులకు ప్రణామములు. దేవునికి శతకోటి వందనాలు.

సున్నిత మనస్కులు, స్పందించే వారు కవులు. ఆ మనసులోని భావాలను, చదివేపాఠకులు ప్రతిస్పందించే భావకులు. నాకు ఒక పుత్రుడు ఇద్దరు పుత్రికలలో ఒకరు మైథిలి. ఒకరు మదిలో సాహిత్యం... మైథిలి మరణించి, నా మదిలో సాహిత్యరూపంలో జీవిస్తుంది. ఇప్పటి నా కవితా సాహిత్యానికి 24 ఏళ్ళు.

నేను వ్రాసిన కవితా సంపుటిని పరిశీలించి నాపై అభిమానంతో తమ అమూల్యమైన అభిప్రాయాలు వ్రాసిన గౌ॥ శ్రీ అద్దేపల్లి రామమోహన రావు గారికి, గౌ॥ డా॥ శ్రీమతి జయప్రద గారికి, శ్రీ తూములూరి రాజేంద్ర ప్రసాద్ గారికి, శ్రీ గుత్తికొండ సుబ్బారావు గారికి, శ్రీ తుర్లపాటి కుటుంబరావు గారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

నా మీద అభిమానంతో, అందమైన భావస్ఫోరకమైన ముఖచిత్రాన్ని గీసి ఇచ్చిన మిత్రుడు, శ్రేయోభిలాషి అయిన శ్రీ పోణంగి సాయిహరీష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

నన్ను అనుక్షణం ప్రోత్సహిస్తూ, వెన్నంటి ఉండి, నా కష్టసుఖాలలో పాలుపంచుకొనే మా వారు ములుగు చంద్రశేఖర్ రావు గారికి కృతజ్ఞతాభి వందనలు. ఎటువంటి సమాచారాన్నైనా క్షణంలో ఇంటర్‌నెట్ ద్వారా నాకు సేకరించి ప్రపంచాన్ని నా ముందు నిలబెట్టే నా ప్రియతమ పుత్రుడు. ములుగు కాశీవిశ్వనాథ్‌కు ఈ అమ్మనాన్న ఆశీస్సులు.

నా శ్రేయోభిలాషులు, మంచి మిత్రులైన శ్రీ డా॥ ఈదూరు సుధాకర్, శ్రీ మౌన శ్రీమల్లిక్, శ్రీ పొన్నూరు శ్రీనివాసులు, శ్రీ మద్దూరి శ్రీనివాసులు, శ్రీ ఏటూరి నాగేంద్ర, శ్రీ ఆలూరు శిరోమణి శర్మ, శ్రీ ఈతకోటి సుబ్బారావు గారు, శ్రీ మోపూరు పెంచలనరసింహం గారు, శ్రీ గుండాల నరేంద్ర, శ్రీ అవ్వారు శ్రీధర్‌బాబు, శ్రీమతి గాయత్రి, శ్రీమతి పాతురి అన్నపూర్ణ గారు, శ్రీమతి గోవిందరాజుల సుభద్ర, వడలి రాధాకృష్ణ శ్రీ జయంపు కృష్ణ, వి. ప్రతిమ.

నా కవితలను ముద్రించి ప్రోత్సహించిన ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, సూర్య, నేటినిజం, సాహిత్య ప్రస్థానం, భావతరంగణి, విశాలాక్షి, మల్లెతీగ, లాయర్, స్టేట్ లీడర్, నది, ఆశ, సాహితీకిరణం మొదలైన పత్రికల వారికి, రేడియోలో ప్రసారం చేసిన కడప, విజయవాడ, హైద్రాబాద్ వారికి నా కృతజ్ఞతలు.

నా కవితలకు బహుమతులిచ్చి ప్రోత్సహించిన, సాహితీ సంస్థలకు, ఇంకా ప్రత్యక్షంగా, పరోక్షంగా నన్ను ప్రోత్సహిస్తున్న నా తోటి కవి మిత్రులకు, శ్రేయోభిలాషులకు నా హృదయ పూర్వక నమస్కారాలు.

ఈ కవితా సంపుటికి అక్షరరూపం ఇచ్చిన చందన గ్రాఫిక్స్, శ్రీ అల్లు కేశవరావు గారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు.

*"బీడువారిన నేలపై కురిసినా*
*మోడువారిన కొమ్మపై కురిసినా*
*చినుకులు చిరుమొలకలై...*
*మట్టిపొరలు చీల్చుకొని వచ్చే*
*విత్తుకు సత్తువే ఈ పన్నీటి చినుకులు*
*మనసుపొరల్లో దాగిన*
*వెతలకు, బాధలకు ఓదార్పులే*
*ఈ కవన చినుకులు".*

**శ్రీమతి ములుగు లక్ష్మి మైథిలి**

# బంగారుతల్లి

చిన్నారి పాపాయి - మాలోగిలిలో వెలిసినవేళ
ఎన్నెన్ని ఆశలో... ఎన్నెన్ని మధురిమలో?
మా చిట్టితల్లి నేలపై పారాడే వేళ,
మా కన్నులలో ఎన్నెన్ని కోటికాంతులో...?
మా ఇంటిదీపం నడిచేవేళ...
మా మనసులో ఎన్నెన్నో భావాలో?
మా మదిలో మెదిలే మైథిలి పలుకాడేవేళ,
మా ఎదలో ఎన్ని వేదాలు పలికినవో?
బుడిబుడి నడకలతో బడిలో చేరేవేళ,
మా ఆనందం అవధులు దాటింది
మా ఇంటి దేవత నాట్యమాడేవేళ,
నెమలి తనగతులు మార్చుకుంది.
మా కంటి పాప పాట పాడేవేళ,
కోయిల తన గొంతు శృతి చేసుకుంది
మా పాప చిరునవ్వులు ఎన్ని వెన్నెలలో?
మా కలల రాణి కంటివెలుగులో
ఎన్ని తారలు మెరిసినవో?
మా పాప వాలు జడ, గలగలపారే కృష్ణమ్మ
మా పాప పూలజడ, అరవిచ్చిన గులాబీ తోట,
మా బంగారు తల్లి మాకు దూరమైనవేళ
మా కళ్ళలో ఎన్ని జలపాతాలో....?

# నువ్వు వస్తావని

మా ముంగిట వెలసిన దీపమా...
మా మది ఆశల సౌధమా...
భువినుంచి దివి కేగిన స్వప్నమా!
ఎటకేగితివి? ఎందుదాగితివమ్మా?
కాసింత దయలేదా మామీద,
ఏ దూర తీరాలలో ఉన్నావమ్మా?..
చల్లగాలిలోనా? చందమామలోనా!
పువ్వులోనా! దేవుని చిరునవ్వులోనా!
ఎక్కడ ఉన్నావని వెతుకనమ్మా?
ఎపుడు వస్తావని ఎదురుచూడను?
ఆకులలో సవ్వడిలో నీగాజుల సవ్వడి..
సెలయేటి గలగలలో నీ అందెల సవ్వడి..
లేగదూడ గెంతులలో నీ పరుగులు...
కోయిల కూస్తున్నా నీవు పిలిచినట్లే వుంది,
చిలుకపలికినా నీవుపలుకాడినట్లే వుంది
అన్నిటిలో నిన్నే వెతుకుతున్నానమ్మా!
నాకళ్ళను వాకిళ్ళుగా తెరచి ఎదురుచూస్తాను
రెప్పవేయక నేను రాలే వరకు
ఎదురుచూస్తాను... నువ్వు వస్తావని...

# ఆలయానికి చేరిన పుష్పా

నేను ఒక అందమైన పుష్పాను
విరిసీ విరియని పూబాలను
మొన్నే మొగ్గ తొడిగిన చిరుప్రాయం...
నా జన్మనిచ్చిన తరువుకు వందనాలు...
కానీ, దేవుడు నీరివ్వకపోతే నేను లేనుకదా!...
నాపై ఆశలు పెట్టుకొన్న నాకన్నతల్లి,
నేను పుష్పిస్తే చూడాలని కలలు కన్నది.
ఏనాటికైనా నేను దేవుడిచెంతకు,
చేరుతానని వాళ్ళకి తెలియదేమో!...
ఎవరి చూపుఅయినా, చెయ్యి అయినా,
నాపై పడుతుందని, ఎండకన్నెరగక,
తన చల్లని ఆకులతో నన్ను దాచేది,
నేను పూర్తిగా వికసించాకా,.... చూసారా....!
మా పూబాల ఎంతగా విరిసిందో.... అని
జగతికి చూపాలని పొంగిపోయేది.
గాలి, వాన తగలకుండా,
కంటిరెప్పలాగా, చంటిపాపయిగా దాచుకుంది
తుదకు దేవుని చెంతకు చేరే సమయం,
ఆసన్నమైంది, తన సేవకు రమ్మని పిలిచాడు.
వాడి, వడలి నేలరాలేకంటే,
దేవుని పాదాలచెంత చేరి
ధన్యత నొందాను తల్లికి ప్రణమిల్లుతూ...

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1780**

* * *